LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM
Visit Internet Edition @ www.zaminryot.com "e-mail : editor@zaminryot.com"

# జమీన్‌రైతు

D.R. UTTHAMA ★★★ HOTEL
డి.ఆర్. ఉత్తమలో విందుల పసందు
- వెజిటేరియన్ భోజనం Rs. 59/-
- నాన్ వెజిటేరియన్ భోజనం Rs. 74/-
- ప్రతి ఆదివారం నెల్లూరు స్పెషల్ ఫుడ్‌తో బఫే లంచ్ రూ. 160/- లతే (అన్ని టాక్స్‌లతో కలిపి).

*Signature Club Members only avail 20% Discount.*
Phones : 317777 - 10 Lines

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు సంపుటి : 73 సంచిక : 21 24.5.2002 శుక్రవారం 14 పేజీలు విడిప్రతి : రూ.3.00లు జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

# పన్నులు వెనక్కుపోయి పట్టుదలలు ముందుకు వచ్చాయి

గోటితో పోయేదాన్ని గొడ్డలి వరకు తెచ్చుకున్నారు - మునిసిపల్ ఇళ్ల పన్నుల పేచీని. నెల్లూరు టౌన్‌లో ఇళ్ల పన్నుల పెంపకం తగ్గించాలని మొదలైన ఆందోళన జిల్లా మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి, ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డిల మధ్య వ్యక్తిగత ప్రతిష్ట పోరాటంగా మారి పోయింది. పన్నులు పెంచడం సహేతుకమా కాదా, తగ్గించడం అవసరమా కాదా అనే చర్చ ప్రక్కన పడిపోయింది. తగ్గిస్తే వివేకానందరెడ్డి విజయం సాధించినట్లు అవుతుంది కాబట్టి ససేమిరా అంటున్నాడు చంద్రమోహన్‌రెడ్డి. తగ్గించకుండా జనం పన్నులు కట్టడం మొదలు పెడితే మంత్రి చిద్విలాసం చేస్తాడు కాబట్టి ఎట్టి పరిస్థితిలోనూ పన్నుల దండకం మొదలు కాకుండా చూడాలని వివేకానందరెడ్డి భీష్మించుకుని వున్నాడు.

నెల్లూరు టౌన్‌లో ఈ రోజు (24తేది) జరుగుతున్న బంద్ ఈ రాజకీయ క్రీడ ఫలితమే. ఉద్యమాన్ని అణిచివేయడానికి మంత్రి సామదాన భేద దండోపాయాలన్నీ ప్రయోగిస్తున్నాడు. మొదటగా ఉద్యమం నడిపే ఐక్య వేదిక నుంచి బిజెపి పార్టీని వేరు చేశాడు. ఆయన ఏ మంత్రం వేశాడో, ఏ మందు పెట్టాడో తెలియదు కాని - మొన్నటి వరకు కాంగ్రెస్, సిపిఎంలతో కల్సి ధర్నాలు, ప్రదర్శనలు చేస్తుండిన బిజెపి నేతలు పన్నులు పెంచడం న్యాయం అని మాట్లాడడం మొదలు పెట్టారు. వారు మళ్లీ తన పట్టు తప్పి పోకుండా చూడడానికి ఒక ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టించి, ఉద్యమానికి దూరంగా జరిగి పోతున్నామని వారి చేతనే ప్రకటింప చేసాడు. బిజెపి జిల్లా నాయకుడు సురేష్‌రెడ్డి, ఆచార్య ఆదిత్య ఇందులో పాల్గొన్నారు. ఈ తలక్రిందులు మార్పుకు వారు చెప్తున్న కారణం - టౌన్లో వీధి దీపాలు, చెరువులో బోట్ షికారు, సిమెంటు రోడ్లు తదితర పనులకు రెండున్నర కోట్ల వరకు ప్రభుత్వం నుంచి మంజూరు చేయిస్తానని మంత్రి హామీ ఇవ్వడమేనట. అభివృద్ధి పనులకు నిధుల మంజూరుకు, ఇళ్ల పన్నుల పెంపకానికి సంబంధం ఏమిటో వివరించి చెప్పలేక తకటిక పడి పోయాడు బిజెపి నాయకుడు సురేష్‌రెడ్డి.

> నెల్లూరులో ఇళ్ల పన్నుల పెంపకంపై జరుగుతున్న ఉద్యమం మంత్రి - ఎమ్మెల్యేల మధ్య రాజకీయ సమరంగా మారింది; పోలీసులు అమాయకంగా ఆ వుచ్చులో చిక్కుకపోతున్నారు; ఎందుకొచ్చిన చికాకు ఇది - చర్చలు జరిపి సమస్య పరిష్కరించుకోవచ్చు కదా?

ఇదిట్లా వుంటే కొత్త ఎస్పీ రాజేంద్రనాథ్‌రెడ్డి గారు అమాయకంగా ఈ వివాదంలో చిక్కుక పోయాడు. శెట్టిగుంట రోడ్‌కు ఎదురుగా బర్మాషెల్ గుంటలో తాత్కాలిక బస్‌షెల్టర్ ఏర్పర్చడానికి ఎస్పీ గారు ఒక ప్రయత్నం చేస్తున్నారు. ఆత్మకూరు బస్టాండ్ దగ్గర ట్రాఫిక్ సమస్య కోసం ఈ ఏర్పాటు. ఆ ప్రాంతంలో సిపిఎం బలం తెలిసిందే. కొత్త బస్ షెల్టర్‌లో మంచి నీళ్లు తదితర వసతులు వున్నాయా లేదా అని చూడడానికి సిపిఎం నేతలు జనార్దన్, మోహన్ రావు, డివైఎఫ్ఐ నరహరి తదితరులు అక్కడకు వెళ్లారట. పోలీసులు వారిని చూడగానే ఏదో ధర్నాకు వచ్చారనుకున్నారు; ఆ సమాచారం ఎస్పీకి అందించారు; ఆయన పొరపాటుపడి వారిని కఠినంగా మాట్లాడాడు; అది తోపులాటకు దారి తీసింది; మాటా మాటా పెరిగింది; అందరినీ అరెస్ట్ చేశారు. దానితో సిపిఎం పార్టీకి, పోలీసుకు మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమండే వాతావరణం నెలకొన్నది. ఇదే కోపంతో నిన్న (23తేది) మునిసిపల్ ఆఫీసు దగ్గర ధర్నా చేస్తున్న సిపిఎం

తొరవ 6A పేజీలో

రండి! తరలిరండి! పాల్గొనండి!



కృష్ణం వందే జగద్గురుమ్!
పరమహంస పరివ్రాజకులు, ఉభయవేదాంత ప్రవర్తకులు
శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామి
వారి దివ్య సంకల్పంతో
వికాస తరంగిణి నిర్వహించు
గీతాజ్యోతి కార్యక్రమము

మే 27వ తేది సాయంత్రం 6.00 గం.లకు

వేదిక VRC గ్రౌండ్స్, నెల్లూరు

V.R. INSTITUTE OF POST GRADUATE STUDIES
(Approved by A.I.C.T.E., New Delhi, Affiliated to S.V.University, Tirupati)
A.C. Subba Reddy Buildings, Nellore.

Courses Offered
- Selection through ICET: M.B.A., M.C.A.
- Selection through SVUCET: M.Sc., Computer Science; M.Sc., Mathematics; M.Sc., Organic Chemistry
- Selection through M.Sc. ISCET: M.Sc., Information Systems

Our Rankers

M.B.A.



B.V.N. Sachindra, V. Sandhya, G. Ravindranath Reddy, B. Sai Lakshmi, B. Sai Sree

M.C.A.

S. Sivarama Krishna, P. Dakshayani, H.C.B. Sulochana Rani, S. Suneetha, G. Jayaprada

M.Sc., Computer Science



P. Niranjan Babu, D. Amrutha, Sk. Asia Banu, K.V. Pinakapani

Survival today depends on the skills which are crucial for a successful Entrepreneurial / corporate career.

To achieve this objective an institution which provides for a gamut of acdemic and technical skills is needed. VRIPS is one such valuable institution which has

- An experienced and committed faculty with well equipped modern laboratories.
- Live training clinics under the supervision of the student adviser and placement content teams.
- Face to face interaction and guest lectures by eminent academicians / ceos.
- Software skills and management games / business tours, workshops etc.,

Though we may not promise the live concerts of great academicians, experts and leaders like Shiv Khera, stephen. R. covey, Bill Gates etc., we are committed to bring their spirited speeches and content to your mind front. That is the reason why our students have succeeded in securing top varsity ranks/scores and achieved good placements.

We made all this a reality under the dynamic leadership of Sri Anam Vivekananda Reddy M.L.A., Secretary & Correspondent, V.R. Group of Institutions, Nellore.

For further details
Visit us at: www.vrips.edu
e-mail:vrips_1994@yahoo.com
Phone : 0861 - 336464.

# యుద్ధం వల్ల దేశానికి నష్టం - బిజెపికి లాభం!

యుద్ధం అంటే మాటలు కాదు; చిన్న పిల్లల ఆట అసలే కాదు. కాని గత ఆరునెలలలో రెండు సార్లు దేశ సరిహద్దులలో యుద్ధ వాతావరణం ఏర్పడింది. డిసెంబర్‌లో పార్లమెంట్‌ను తీవ్రవాదులు ముట్టడించినప్పుడు ఒకసారి, ఇప్పుడు కాశ్మీర్‌లోని సైనిక నివాస ప్రాంతాలపై ఆత్మాహుతి దళం సభ్యులు దాడి చేసి 34 మంది అమాయకులను పూచకోత కోసినప్పుడు రెండవసారి.

> **శత్రుదేశం భూభాగాన్ని ఆక్రమించుకొనే అవకాశం లేనప్పుడు సమరం చేసి ప్రయోజనం ఏమి వుంది?**
> **పాకిస్తాన్‌పై అంతర్జాతీయంగా వొత్తిడి తెచ్చి తీవ్రవాదులకు మద్దతు మానేట్లు చేయగల్గితేనే మనం విజయం సాధించినట్లు!**

యుద్ధం అంటే కొన్ని కోట్ల మంది జీవితాలను చిందరవందర చేసే క్రూర రాజకీయ క్రీడ. పాత కాలంలో రాజుల రాజ్య కాంక్ష యుద్ధాలకు కారణ భూతమయ్యింది; ఇప్పుడు రాజకీయ వేత్తల పదవీ ప్రయోజనాలు యుద్ధాలను ప్రేరేపిస్తున్నాయి. కాశ్మీర్ తీవ్రవాదులకు ఆశ్రయం, శిక్షణ, ఆర్థిక సహాయం ఇవ్వడం గత రెండు దశాబ్దాలుగా పాకిస్థాన్ పాలకులకు తప్పనిసరి అవుతున్నది. అవి నిల్పితే అంతర్గతంగా వత్తిడి తట్టుకోలేక పోతున్నారు. ఆఫ్ఘనిస్తాన్‌పై అమెరికా యుద్ధం తర్వాత పరిస్థితి మారి పోయింది. తీవ్రవాదులను సమర్థించే పాలకులను అంతర్జాతీయ సమాజం క్షమించడం లేదు. పాకిస్తాన్ పాలకులకు పెద్ద చిక్కు ఇదే ఇప్పుడు. కాశ్మీర్ తీవ్రవాదులు పాక్ పాలకుల అదుపులో లేరు. కాశ్మీర్‌లో తీవ్రవాదుల అరాచకాలు గత దశాబ్దంగా కొనసాగుతున్నాయి. వాటిని మన సరిహద్దుల లోపల ఎదుర్కోవడం తప్ప, తెగబడి సరిహద్దుల అవలకు సైన్యాన్ని పంపే సాహసం భారతదేశం ఇప్పటి వరకు చేయలేదు. అందుకు కారణం - ఈ తీవ్రవాదులు స్వాతంత్ర్య సమర యోధులని పాకిస్తాన్ ప్రపంచ దేశాల దగ్గర వాదించడం! అయితే వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై ఆఫ్ఘన్ తీవ్రవాదుల దాడి తర్వాత పరిస్థితి మారి పోయింది. తమ భూభాగంపై అలజడి సృష్టించిన తీవ్రవాదులను ఆఫ్ఘనిస్తాన్ భూభాగంపై దాడి ద్వారా అణిచివేయాలని అమెరికా ప్రయత్నించింది; పాలస్తీనా విషయంలో ఇజ్రాయిల్ కూడా ఇదే పద్ధతి పాటించింది. దానితో పాకిస్తాన్‌పై యుద్ధానికి భారత దేశం పూనుకుంటే అడ్డు చెప్పలేని పరిస్థితిలో పడి పోయింది అమెరికా. మీకొక న్యాయం మాకొక న్యాయమా అని భారతదేశం అడిగితే సమాధానం చెప్పలేరు కదా?

పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో తీవ్రవాద శిబిరాలను మూసివేస్తే సమస్య పరిష్కారం అవుతుంది. కాని ఆ తీవ్రవాదులు పాక్ పాలకుల మాట వినే దశ దాటి పోయారు. ఈ అవకాశాన్ని తనకు అనుకూలంగా మలచుకోవడానికి బిజెపి ప్రభుత్వం, యుద్ధానికి సై అని రంకెలు పెడుతున్నాడు ప్రధానమంత్రి వాజ్‌పాయి. రాజకీయంగా అది ఆయనకు చాలా అవసరం. దేశంలోపల బిజెపి పరిస్థితి చాలా దయనీయంగా వుంది. ఒక్క గుజరాత్‌లో తప్ప మరే రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వాలు లేవు; ఎక్కడ ఉప ఎన్నికలు జరిగినా బిజెపి అభ్యర్థులు ఓడి పోతున్నారు. ఉత్తరప్రదేశ్ సైతం మాయావతి పరమైంది. ఒక వేళ మధ్యంతర ఎన్నికలంటూ వస్తే బిజెపి బలం దిగజారి పోతుందని ఒపీనియన్ పోల్ అంచనాలు చెప్తున్నాయి. పాకిస్తాన్‌తో యుద్ధం జరిపి, గెలవగలిగితే బిజెపికి కొత్త వూపిరి వస్తుంది. అందుకే వాజ్‌పాయి అంత తొందర పడుతున్నాడు.

అయితే కాశ్మీర్‌లో తీవ్రవాద సమస్యకు యుద్ధం పరిష్కారం కానే కాదు. అంత పెద్ద అమెరికా, ఆఫ్ఘనిస్తాన్ తీవ్రవాదులను ఏమి చేయగల్గింది చెప్పండి? యుద్ధాలు రెండు రకాలు; శత్రుదేశం భూభాగం మొత్తాన్ని వశం చేసుకోవడం కోసం జరిపేది మొదటి రకం; శత్రుదేశాన్ని భయపెట్టడానికి జరిపేది రెండవ రకం. మొదటి రకం యుద్ధం ప్రస్తుత ప్రపంచ రాజకీయ వాతావరణంలో అసాధ్యం. 1971లో పాకిస్తాన్ సైన్యం మనకు లొంగిపోయినా ఇందిరాగాంధీ పాక్ భూభాగంలో ఒక్క అంగుళం మన సరిహద్దుల లోపలకు కలుపుకోలేక పోయారు. మొన్నటి కార్గిల్ యుద్ధంలో జరిగింది కూడా అదే. పాక్ వైపు నుంచి తప్పు జరిగినా మన సైనికులు వారి సరిహద్దుల లోపలకు వెళ్లలేక పోయారు. ఇప్పుడు కూడా అంతే. యుద్ధం చేసిన తర్వాత సంధి సమయంలో ఎవరి సరిహద్దుల లోపలకు వారు వచ్చి తీరవల్సిందే. కేవలం తీవ్రవాద శిబిరాల ధ్వంసం కోసం మాత్రమే ఇప్పుడు యుద్ధం చేయాలి. తీవ్రవాదులకు సహాయం చేయకుండా పాక్ పాలకులను ఒప్పించి యుద్ధం నిల్పి వేయాలి.

కొరవ 6A పేజీలో

## పాక్‌యుద్ధ పాటవం కేవలం 72 గంటలు మాత్రమే!

పాకిస్తాన్‌తో పోలిస్తే మన సైనిక బలం చాలా ఎక్కువ. సైనికుల సంఖ్య నుంచి ఆటం బాంబుల వరకు అన్నిటిలోను మనదే పైచేయి. మనం ఏడాదికి 70వేల కోట్ల రూపాయల వరకు రక్షణపై ఖర్చు పెడుతున్నాము; వారు కనాకష్టంగా 16,500 కోట్ల రూపాయలతో సర్దుకుంటున్నారు. అయితే స్థూల జాతీయోత్పత్తిలో మన రక్షణ వ్యయం సైతం రెండున్నర మాత్రమే; వారిది నాలుగున్నర శాతం వరకు వుంది. అంత పేద దేశం పాకిస్తాన్. పాకిస్తాన్‌తో పోలిస్తే మన సైనికులు 11 లక్షలైతే వారి సంఖ్య అందులో సరిగ్గా సగం మాత్రమే. మన వద్ద యుద్ధానికి పనికి వచ్చే విమానాలు 800 వున్నాయి; వారి వైమానిక వాహనాలు కేవలం 450. నావికా దళంలో అయితే వారు మన దరిదాపులలో కూడా లేరు.

ఏ దేశమైనా యుద్ధం చేయడానికి పూనుకుంటే వారి వద్ద వున్న మందు గుండు సామగ్రి, ఇంధనం నిల్వ వంటి వాటి ఆధారంగా ఆ దేశం యుద్ధ పాటవం లెక్క వేస్తారు. గత కొంత కాలంగా పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ హీనాతి హీనంగా తయారయ్యి వుంది. వారి విదేశీ మారక ద్రవ్య నిల్వలు దాదాపు శూన్యం. అందువల్ల తగినంత పెట్రోల్ స్టాక్ పెట్టుకోలేక పోతున్నారు. ఆఫ్ఘని స్తాన్‌లో తమ అవసరాల పుణ్యమా అని అమెరికా చేసే దానాలతో నెట్టుకుని వస్తున్నారు జనరల్ ముషారఫ్. ఇప్పుడు యుద్ధమే

కొరవ 6A పేజీలో


# సంస్మరణ



మాకు అత్యంత ప్రియతములు, మా అభ్యున్నతికి కారకులు,
బంధు జనప్రియులు, సమతావాది

## పూండ్ల చెంచురెడ్డి గారు

పరమపదించి 27.5.2002తేదికి
పదనాలుగు సంవత్సరాలు నిండుతాయి.
ఈ సందర్భంలో వారిని సంస్మరించుకుంటూ....

భార్య : పూండ్ల కామేశ్వరమ్మ

కుమారులు
డా. పూండ్ల శ్రీనివాసులురెడ్డి
పూండ్ల వెంకురెడ్డి

కోడళ్లు
పూండ్ల దేవసేన, పూండ్ల అరుణ

మనుమలు... మనుమరాండ్రు
సరిత, సతీష్, వినీల, షాలిని

LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM Visit Internet Edition @ www.zaminryot.com "e-mail : editor@zaminryot.com
Registered : RN 1156 / 57 No. Plg. / RNP / 52 / 8 / 2000


# సంస్మరణ



జననం
21.9.1918

మరణం
29.5.1997

## శ్రీ గునుపాటి రామచంద్రారెడ్డి గారు

మాజీ శాసనమండలి సభ్యుడు, నెల్లూరు

పరమపదించి 29.5.2002 తేదికి ఐదు సంవత్సరాలు పూర్తవుతాయి.

## పంచమ వర్ధంతి

సందర్భంలో వారి పవిత్రాత్మకు శాంతిని కలుగజేయమని
భగవంతుని ప్రార్థిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

**కుటుంబ సభ్యులు**

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. Ph: 091-861-327354, Offset Printing at Zaminryot Press, Nellore.